ChimataMusic.com

# ఇందువదన కుందరదన మందగమన మధురవచన..

**చిత్రం: ఛాలెంజ్ (1984)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

అతడు: ఇందువదన కుందరదన మందగమన మధురవచన గగన జఘన సొగసు లలనవే..

ఇందువదన కుందరదన మందగమన మధురవచన గగన జఘన సొగసు లలనవే..

తొలివలపే తెలిపే చిలిపి సిగ్గేలనే??

చెలి చిగురు తొడిగే వగల మొగ్గేలనే??

ఐ లవ్ యూ ఓ హారికా..

నీ ప్రేమకే జోహారిక!!

ఐ లవ్ యూ ఓ హారికా..

నీ ప్రేమకే జోహారిక!!

ఇందువదన కుందరదన మందగమన మధురవచన గగన జఘన సొగసు లలనవే!!

**చరణం 1:**

అతడు: కవ్వించే కన్నులలో, కాటేసే కలలెన్నో..

పకపక నవ్వులలో, పండిన వెన్నెలపై నన్నందుకో..
ఆమె: కసికసి చూపులతో, కొస కొస మెరుపులతో నన్నల్లుకో..

అతడు: ముకుళించే పెదవుల్లో మురిపాలు, ఋతువుల్లో మధువంతా సగపాలు..
సాహోరే భామ.. హొయ్!!

ఇందువదన కుందరదన మందగమన మధురవచన గగన జఘన సొగసు లలనవే..
తొలివలపే తెలిపే చిలిపి సిగ్గేలనే??
చెలి చిగురు తొడిగే వగల మొగ్గేలనే??

ఐ లవ్ యూ ఓ హారికా..
నీ ప్రేమకే జోహారిక!!
ఐ లవ్ యూ ఓ హారికా..
నీ ప్రేమకే జోహారిక!!

## చరణం 2:

ఆమె: మీసంలో మిసమిసలు, మోసాలే చేస్తుంటే..
బిగిసిన కౌగిలిలో, సొగసరి మీగడలే దోచేసుకో..
అతడు: రుస రుస వయసులతో, ఎడదల దరువులతో ముద్దాడుకో!!

ఆమె: తొలిపుట్టే ఎండల్లో సరసాలు..
పగపట్టే పరువంలో ప్రణయాలు..
జోహారే ప్రేమా.. హొయ్!!

అతడు: ఇందువదన కుందరదన మందగమన మధురవచన గగన జఘన సొగసు లలనవే..
తొలివలపే తెలిపే చిలిపి సిగ్గేలనే??

చెలి చిగురు తొడిగే వగల మొగ్గలనే??

ఐ లవ్ యూ ఓ హారికా..

నీ ప్రేమకే జోహారిక!!

ఐ లవ్ యూ ఓ హారికా..

నీ ప్రేమకే జోహారిక!!

ఇందువదన కుందరదన మందగమన మధురవచన గగన జఘున సొగసు లలనవే!!